TIMES OF VARTHA (02-06-24)f_times of varha main (13-2).qxd 6/2/2024 6:54 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 02 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 319 | పేజీలు 07 | వెల : 6/-


# అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేస్తాం

**రాష్ట్ర అవతరణ దినోత్సవంపై కెసిఆర్‌కు గౌరవం లేదు**

**త్వరలోనే కులగణనను చేపడతాం**

**కెసిఆర్‌ను దారికి తెచ్చుకోవడానికే సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్ : సిఎం రేవంత్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అమరవీరులను గుర్తించేందుకు కమిటీ వేసి వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం విలేకరులతో సిఎం రేవంత్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీ వ స్తారని ఆశిస్తున్నామన్నారు. ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా కేంద్రంలో ఇండియాకూటమే అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో 9 నుంచి 12 ఎంపి స్థా నాలు, రెండు ఎమ్మెల్సీలు, ఒక ఎమ్మెల్యే గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తెలంగాణకు నాలుగు కేంద్రమంత్రి పదవులు అడుగుతానని ఆయన తెలిపారు. ఒకవేళ అనుకున్న ఫలితాలు రాకపోతే మరో రెండు గంటలు ఎక్కువ పనిచేస్తానని ఆయన తెలిపారు. కెసిఆర్ చెప్పినట్టు సెక్రటేరియట్ బయట కాకుండా సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ తెలిపారు. కొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించేందుకు బాధ్యతలను అప్పగించామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యాపార వస్తువుగా మార్చి కెసిఆర్ లాభం పొందాలని చూశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పిసిసి కంటే ఏఐసిసి నిర్ణయమే ఫైనల్ అని ఆయన తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, జంపన్నలను చంపిన రాజులుగా కాకతీయులను చూస్తానన్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం విషయంలో ఏదైనా ఉంటే అందెశ్రీ చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

## ఎరువులు, విత్తనాలు రైతుల డిమాండ్ మేరకు

రాష్ట్రంలో పవర్ కట్స్ లేవని, లోకల్ లీడర్లు, కింది స్థాయి అధికారులను పట్టుకొని హరీష్ రావు చిల్లర డ్రామాలు చేస్తున్నారని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విత్తనాల కొరత లేదని, రైతులు ఒకే బ్రాండ్ ను కోరుతున్నారన్నారు. ఎరువులు, విత్తనాలను రైతుల డిమాండ్ మేరకు 10 శాతం అధికంగా తీసుకొచ్చామని ఆయన తెలిపారు. కాళేశ్వరం, మేడిగడ్డపై ఎన్డీఏస్ఏ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చించి అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవంపై కెసిఆర్‌కు గౌరవం లేదు

భిన్నాభిప్రాయాలు ఉన్నా అవతరణ వేడుకలకు కెసిఆర్ రావాల్సి ఉందని సిఎం రేవంత్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు రాని కెసిఆర్ అసెంబ్లీ వస్తారా అని సిఎం రేవంత్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవంపై కెసిఆర్‌కు గౌరవం లేదన్నారు. భారత దేశ స్వాతంత్ర విషయంలో పాకిస్తాన్ ఒకరోజు ముందుగానే వేడుకలు చేసుకుంటున్నట్టు కెసిఆర్ చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అఖిలపక్షంలో పిలుద్దాం అనుకుంటే రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డెక్కి మాట్లాడిన వారిని పిలిస్తే అఖిలపక్షానికి వచ్చి కొత్తగా చెప్పేది ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ లోగోలో అమరవీరుల స్థూపం ఉండవద్దా అని ఆయన అన్నారు. అమరవీరుల కుటుంబాలపై కెసిఆర్ కుటుంబానికి అక్కసు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. లోగోలో అమరవీరుల స్థూపం పెట్టినా వారు సహించలేక పోతున్నారని ఆయన విమర్శించారు. కొత్త తెలంగాణ తల్లి విగ్రహం, కొత్త ప్రభుత్వ లోగోను ఒకేసారి ఆవిష్కరిస్తామన్నారు.

## త్వరలోనే కులగణనను చేపడతాం

వేడుకలకు అందర్నీ పిలిచామని, బిజెపిని ఇగ్నోర్ చేయలేదని ఆయన తెలిపారు. రూ. 1000 కోట్లతో అమరవీరుల స్థూపం కట్టాలని గతంలోనే తాను డిమాండ్ చేశానని, ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రతి దానికి ఎన్నికల కమిషన్ అనుతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ముళ్లకంచెలు వేయలేదని, రాష్ట్రంలో విద్య, స్పోర్ట్‌ను ప్రోత్సహించాలనుకుంటున్నానని ఆయన తెలిపారు. బిసి కుల గణన చేసేందుకు కసరత్తు ప్రారంభించామని, త్వరలోనే కులగణనను సైతం చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## కెసిఆర్‌ను దారికి తెచ్చుకోవడానికే సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్

ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారని సిఎం రేవంత్ ప్రశ్నించారు. అప్పుడు సిబిఐ విచారణ ఎందుకు జరపలేదని ఆయన మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఎన్నికల కోడ్ ముగియగానే సమీక్ష నిర్వహిస్తామని సిఎం రేవంత్ చెప్పారు. తెలంగాణ పోలీసుల ఆత్మస్థైరం దెబ్బతినేలా బిజెపి వ్యవహారిస్తోందని ఆయన మండిపడ్డారు. కెసిఆర్‌ను దారికి తెచ్చుకోవడానికే బిజెపి సిబిఐ విచారణ కోరుతుందని ఆయన ఆరోపించారు.

# సోనియాగాంధీ లేకుంటే ఈ జన్మలో తెలంగాణ వచ్చేది కాదు



**ఎంతోమంది ఆత్మబలిదానాలు గ్రహించిన సోనియా ఒక తల్లిగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు**

**10 సంవత్సరాలుగా అన్ని స్కీములలో స్కాములే**

**2016లో ఎంపీగా కవితకు ఓటమి ఖాయం అని దూరదృష్టితో చెప్పాను.. అదే జరిగింది**

**పార్లమెంట్ ఎన్నికల్లో 9 నుంచి 13 సీట్లు కాంగ్రెస్ పార్టీకి ఖాయం**

**10 సంవత్సరాలు పాటు కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలో ఉంటుంది**

**ఓల్డ్ సిటీలో సీట్లు రాకున్నా అక్కడి నుంచి ఎయిర్పోర్ట్ కు మెట్రో వేయించాం**

**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

5లో..

# బిఆర్ఎస్ క్యాండిల్ ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ నేతలు శనివారం గన్‌పార్క్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పాల్గొనడంతో ఆ పార్టీ శ్రేణులు భారీగా గన్ పార్క్ వద్దకు చేరుకున్నారు. క్యాండిల్ ర్యాలీలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, పార్టీ అగ్రనేత హరీశ్‌రావు, ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్, బిఆర్ఎస్ నేతలు అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. అనంతరం గన్ పార్క్ నుంచి సచివాలయం వద్ద ఉన్న అమరవీరుల స్మారక చిహ్నం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

TIMES OF VARTHA (02-06-24)f_times of varha main (13-2).qxd 6/2/2024 6:54 AM Page 2



## తెలంగాణ ప్రభుత్వం ఆశలకు ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

**సీఐటీయూ రాజశేఖర్..**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హస్మాత్ పేట, కూకట్పల్లి, ఎల్లమ్మబండ యూపీహెచ్ సిలల్లో బాలానగర్ పిహెచ్సిలలో సీఐటీయూ అనుబంధ సంఘము ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్లు వినతిపత్రాలను అందజేశారు ఆశలకు నష్టం కలిగించే,ఎగ్జామ్స్ పెట్టె నిర్ణయన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకిస్తున్న పారితోషకాలను 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలి అదే విధంగా గతంలో ఇచ్చినట్టుగా ఆశలకు ప్రతినెల రెండవ తేదీననే పారితోషికాలు చెల్లించాలి ఆశలకి ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ సర్టిఫికెట్ జారీ చేయాలి, ఖర్చులకి 50,000 చెల్లించాలి రిటైర్మెంట్ బెనిఫిట్ అయి లక్షలు చెల్లించాలి ఇస్తున్న పారితోషకం నీ సగం పెన్షన్ గా చెల్లించాలి మూడు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలి ఇలాంటి ఆలస్యం జరగకుండా చూడాలి పారితోష్కం లేని పనులు చేయించవద్దు బీపీ, షుగర్ టెస్టులు ఎన్సీడీ,ఆబా కార్డ్స్ తదితర ఏఎన్ఎం ల పనులను ఆశాలతో చేయించవద్దు ఆశలకు పని భారం తగ్గించాలి, జాబ్ చార్ట్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశలు అనిత,సబియా,పద్మ,శ్రీదేవి,మంజుల,సుహాసిని,సుమలత,వినోద,సంతోషిని, పర్వీన,సోమలత, అఖిల, రూబీని,రవళి, స్వర్ణ,పద్మ,రాణి,లలిత,ఆఫ్రిన్, స్వాతి,దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని ఆదర్శ జిల్లాగా పాఠశాలను తయారు చేయాలి





**పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా పేరుపొందేలా పాఠశాలలను తయారు చేయాలి పాఠశాలల పున:ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని విఓలను ఆదేశించారు పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్య ప్రమాణాలు పెంచాలి.అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీల్లో భాగంగా నర్సింగి మండలంలోని జాప్తి శివునూర్ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న సంప్ నిర్మాణం, ఎలక్ట్రిసిటీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మా ఆదర్శ పాఠశాలలకు రెండో విడత అడ్వాన్సుగాను మరొక 25% నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 50% నిధులువిడుదల చేశామని వీటిని వినియోగించుకుని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులను జూన్ 5 వ తారీఖు లోగా పూర్తి చేయాలని లను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి రెండు రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పాఠశాలలు తనిఖీకి ఎప్పుడైనా సెంట్రల్ టీం వచ్చినా పిల్లలకు అన్ని వసతులను ఏర్పాటు చేశామని గర్వంగా చెప్పుకునేలా ఉండాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టీఎస్ఎస్పీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో గట్టుపల్**



టైమ్స్ ఆఫ్ వార్త – గట్టుప్పల్

గట్టుపల్ మండల కేంద్రంలో మునుగోడు నియోజవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘట్టుపల్ మండల సోషల్ మీడియా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు సోషల్ మీడియా అసెంబ్లీ కో ఆర్డినేటర్ మారేపల్లి కుమార్,ఘట్టుప్పల్ మండల కో ఆర్డినేటర్ టేకుమట్ల నాగేష్, వేణు,మర్రిగూడెం జిల్లా శంకర్,నాంపల్లి సైదులు,చౌటుప్పల్ జగన్ నాయక్,నారాయణపురం గణేష్,చండూరు రాహుల్ రాజ్,మునుగోడు చింటూ,తిరుమణి గణేష్,మండల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – గట్టుప్పల్

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో టీ పిసిసి సోషల్ మీడియా టీం మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం గ్రామ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య గట్టుప్పల్ మండల టిపిసిసి కోఆర్డినేటర్ టేకుమట్ల నాగేష్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భీమ గాని మల్లేశం గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అబ్బాస్ గట్టుప్పల మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ గట్టుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెదగాని నరేందర్ గట్టుప్పల పట్టణ శాఖ అధ్యక్షులు పగిళ్ల ఆది నామని బుచ్చయ్య తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## జూన్ 3 నుండి ఎస్ఎస్సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**విద్యాశాఖ అధికారి మెదక్ జిల్లా**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైల లక్ష్మణ్

మార్చి 2024లో జరిగిన పదవ తరగత పబ్లిక్ పరీక్షలలో అనుతీర్ణులైన విద్యార్థుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుండి 13 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరిక్షలు నిర్వహించనున్నారు, మెదక్ జిల్లాలో మొత్తం (783 మంది విద్యార్థులున్నారు.ఇందుకుగాను"మెదక్ పట్టణంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేయబడినాయి.పరీక్షలు ఉదయం 9.30 గం.నుండి మధ్యాహ్నం 12.30గం వరకు నిర్వహించబడతాయి.జనరల్ సైన్స్ మాత్రం పార్ట్–1 మరియు పార్ట్–1ఎ గా రెండు రోజులు ఉంటుంది.8వ తేదీ నాడు ఉ:09:30 నుండి 11:00 వరకు పార్ట్–1 పిసికల్ సైన్స్ 10 వ తేదీ నాడు పార్ట్ జీవ శాస్త్రం ఉంటాయి.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాతో పాటు సిట్టింగ్ స్క్వాడ్ కూడా ఏర్పాటు చేయల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రతి కేంద్రంలో ప్రదమ చికిత్స కొరకు ఒక ఏ న్ మ్ నియమింపబడనున్నారు.05 ని"లు ఆలస్యంగా వచ్చినట్లైతే విద్యార్థులు లోనికి అనుమతించబడరు.కనుక విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలి.ఉ.9:00"నుండే విద్యార్థులు లోనికి అనుమంప బడతారు. విద్యార్థులు,ఇన్విజిలేటర్లు,చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఎవరు కూడా సెల్ పోన్ గాని లేక ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి గాని లోనికి తీసుకోని వెళ్ళరాదని కఠిన ఆంక్షలు విధించారు.

## వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా చేగుంట

మెదక్ జిల్లా చేగుంట మండలం కన్యారం గ్రామానికి చెందిన సరితను రాయపోల్ గ్రామానికి చెందిన కరుణాకర్ అనే యువకుడు రెండు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. వీరికి ఒక కుమారుడు సంతానం ఉంది. వరకట్నం వేధింపులతో భరించలేక రాత్రి ఇంటి నుంచి వచ్చిన సరిత రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు కొన్ని రోజుల క్రితం గా వీరికి గొడవలు జరుగుతూ ఉండేవని దాని కారణంగానే చెరువులో పడి మృతి చెందిందని పలువురు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక పెద్ద చెరువులో మహిళ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి మహిళ ఎవరు అనే కోణంలో విచారణ చేసి కన్యవరం గ్రామానికి చెందిన సరితగా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండాలి





**నార్సింగ్ మండల కేంద్రంలో లోని**

**పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత విత్తన, ఎరువుల దుకాణ దారులు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నేడు నార్సింగ్ మండలం జిలుగు విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.ఈరోజు నార్సింగి మండలంలో పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. నార్సింగ్ మండలంలో ఇప్పటివరకు 170 క్వింటాళ్ల జీలగ విత్తనాలకు 169.80 జీలుగా విత్తనాలు రావడం జరిగింది పెద్ద జనుము 60 క్వింటాలకు గాను 60 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ జరిగింది పచ్చిరొట్ట ఎరువులు అయినటువంటి జీలుగా జనుము విత్తనాలను నేలలో వేసి 40 రోజులపాటు పెంచి భూమిలో కలియ దున్నినట్లయితే భూమిలో సేంద్రియ కార్బన పదార్థం పెరుగుతుంది అదేవిధంగా భూమికి మేలు చేసేటువంటి సూక్ష్మజీవుల వృద్ధి మరియు వానపాముల సంతతి పెరగడం వల్ల పంట యొక్క దిగుబడి పెరుగుతుంది. భూమి యొక్క భౌతిక స్థితి మరియు రసాయన స్థితిలో మార్పు వల్ల పంట యొక్క వేర్ల పెరుగుదల సులువుగా ఉండటం వల్ల పంటల దిగుబడి పెరుగుతుంది మరియు నేల యొక్క ఉదజని స్థిరీకరిస్తుంది మరియు నేలలో తేమను నిలుపుకునే శక్తి పెరగడం ద్వారా పంట కాలంలో నీటి వినియోగం తగ్గుతుంది ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా 60 శాతం సబ్సిడీపై జీలుగా మరియు జన్మ విత్తనాలను తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ మరియు నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 6400 క్వింటాళ్లకు గాను 4956 క్వింటాళ్ల జీలుగా మరియు జనుము విత్తనాలను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు ప్రాథమిక సహకార సంఘం మరియు అగ్రో రైతు సేవ కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో తీయడం జరిగింది జిల్లా వ్యాప్తంగా సుమారుగా 80% పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ పూర్తయింది మిగిలిన 20 శాతం విత్తనాల పంపిణీ కూడా త్వరలోనే చేయడం జరుగుతుంది రైతులకు కావాల్సిన జీలుగా జనుము విత్తనాలను తెప్పించే ప్రయత్నం చేయడం జరుగుతుంది ఈ వానాకాలం జిల్లా వ్యాప్తంగా 40 వేల ఎకరాల్లో ప్రత్తి పంట సాగయ్యే అవకాశం ఉంది అందుకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా వివిధ విత్తన డీలర్ల వద్ద అన్ని రకాల కంపెనీలకు చెందినటువంటి వివిధ బ్రాండ్ల ప్రత్తి విత్తనాలు 39 7000 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నవి బీటీ 2 హైబ్రిడ్ విత్తనాలన్నీ సుమారుగా ఒకే రకమైన దిగుబడిని పొందే అవకాశం ఉంది దిగుబడి ముఖ్యంగా నేల స్వభావం వాతావరణ పరిస్థితులు పంటలో యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ ఎరువుల వాడకంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి రైతులు కేవలం ఒకే బ్రాండ్ విత్తనాలపై కాకుండా అన్ని రకాల ప్రత్తి విత్తనాలు వారి నేలకు అనుగుణంగా వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు కాబట్టి జిల్లా వ్యాప్తంగా ప్రత్తి విత్తనాల కొరత లేదు. భూమిలో సరైన తేమ శాతం ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేయాల్సిందిగా రైతుల్ని కోరడం జరుగుతుంది ఎందుకంటే సరైన తేమ లేనప్పుడు మొలక శాతం తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి ఒకటి రెండు పెద్ద వానలు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని రైతులకు సూచించడం జరుగుతుంది జిల్లావ్యాప్తంగా వరి. 327113 ఎకరాలు ప్రత్తి మొక్కజొన్న 40619 ఎకరాలు, మొక్కజొన్న 373509 ఎకరాలు మొత్తం కలిపి 373509 సాగయ్యే అవకాశం ఉంది వీటికి సరిపడా ఎరువులు ప్రస్తుతం యూరియా 11328 డి ఏ పి 612 కాంప్లెక్స్ 2874 పొటాష్ 362 సూపర్ ఫాస్ఫేట్ 241 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నవి నాణ్యమైన విత్తనాలను అందజేయాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు విత్తన డీలర్ల దుకాణాలను వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ కలిపి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ విత్తనాల నిరోధించడానికి నిరంతరం తనిఖీలు జరుగుతున్నవి రైతులు వ్యవసాయ శాఖ జారీ చేసినటువంటి విత్తన లైసెన్సు కలిగిన దుకాణాల ద్వారా మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలి తీసుకున్న విత్తనానికి తప్పనిసరిగా బిల్లులను విత్తన ప్యాకెట్లను పంటకాలం అయ్యేవరకు జాగ్రత్తపరచు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పనులను నాణ్యతతో పూర్తి చేయించాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు వీలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను నాణ్యతతో పూర్తి చేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శనివారం సందర్శించి పనులను పరిశీలించారు. తరగతి గదులు, కిచెన్ షెడ్, నీటి సంపు తదితర చోట్ల కొనసాగుతున్న పనులను తనిఖీ చేసి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని పాఠశాలలను సందర్శిస్తూ, పనుల తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ను ఆదేశించారు. పాఠశాలలు తెరుచుకునే సమయం నాటికి అన్ని పనులు పూర్తి చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించాలని, పనులకు ఆటంకాలు ఏర్పడకుండా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో నీటివసతి, టాయిలెట్స్ తప్పనిసరి ఉండాలని, బడి ఆవరణను శుభ్రం చేయించాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జప్యం వద్దు..

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు తుది దశలో ఉన్నాయని మూడు రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. ఈరోజు నిజాంపేట మండలంలోని ప్యాక్స్ నిజాంపేట కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్యాక్స్ సిఈఓ శోభారాణి ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సీజన్లో నిజాంపేట కొనుగోలు కేంద్రంలో 324 రైతుల నుండి 10786.80 క్వింటళ్ళ ధాన్యం కొనుగోలు చేయటం జరిగినదని కొనుగోలు కేంద్రం నందు మిగిలి ఉన్న ధాన్యాన్ని ఈరోజు తో కొనుగోలు పూర్తి చేసి మరియు మిల్లులకు తరలింపు కూడా పూర్తి చేయాలని నిర్వహకులను ఆదేశించారు. గత యాసంగి సీజన్లో జిల్లాలో నాటికి 2,18,000.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయ టం జరి గింది. 410 కొనుగోలు కేంద్రాలలో యాభై ఎనిమిది (58) కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేసారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,70,120.440 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 65,990 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ.490.54 కోట్లు చెల్లించడం జరిగింది. 344 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం..

## ముస్తాబైన మెదక్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని మెదక్ సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. 1 నవంబర్ 1956 న, తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్లో విలీనమై, పూర్వపు మద్రాసు నుండి ఆ రాష్ట్రాన్ని చెక్కడం ద్వారా ప్రత్యేకంగా తెలుగు మాట్లాడే ప్రజల కోసం ఏకీకృత రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. 1969లో తెలంగాణా ప్రాంతంలో కొత్త రాష్ట్రం కోసం నిరసనలు జరిగాయి, 1972లో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. వివిధ సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాలు మరియు ప్రభుత్వ ఉద్యోగులు అందరూ 1969 ఆందోళనలో ముఖ్యమైన పాత్రలు పోషించారు. దాదాపు 40 ఏళ్ల నిరసనల తర్వాత, తెలంగాణ బిల్లును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మరియు భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఫిబ్రవరి 2014లో లోక్‌సభలో ఆమోదించింది. ఈ బిల్లును 2014లో భారత పార్లమెంటులో ప్రవేశపెట్టారు మరియు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం స్వీకరించబడింది. అదే సంవత్సరం దాని ఆమోదం. ఈ బిల్లు ప్రకారం వాయువ్య ఆంధ్రప్రదేశ్‌లోని పది జిల్లాలతో తెలంగాణ ఏర్పడుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రాముఖ్యత తెలంగాణ ఏర్పాటు తెలంగాణ ఉద్యమ విజయాన్ని సూచిస్తుంది. ఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణను అధికారికంగా విభజించినందుకు గుర్తుచేస్తుంది. తెలంగాణ ప్రజల ఆశలను సాకారం చేస్తూ 2014 జూన్ 2న 57 ఏళ్ల ఉద్యమం ముగిసింది. ఈ ఉద్యమం ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేక గుర్తింపును అందించడమే కాకుండా, ఇప్పుడు రాష్ట్ర సరిహద్దులను చూపే భారతదేశ మ్యాప్‌లో మార్పును కూడా సృష్టించింది. ప్రతి సంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, భారతదేశ ప్రధాన మంత్రి మరియు రాష్ట్రపతి, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకులు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎవరు ప్రకటించారు? ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో భారత రాష్ట్రపతిచే ఆమోదించబడింది మరియు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంగా నిర్ణయించబడింది. తెలంగాణను స్వతంత్ర రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1 జూలై 2013న ఒక సంవత్సరం ముందు ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ చరిత్ర ఏమిటి? తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి చాలా ఏళ్ల నాటి చరిత్ర ఉంది. తెలుగు మాట్లాడే సమాజానికి ప్రత్యేక భాషాపరమైన ఆందోళనలను ఉటంకిస్తూ తెలంగాణ వాసులు 1952 నుంచి ప్రత్యేక రాష్ట్రం కోసం అడుగుతున్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ఆమోదించిన తర్వాత తెలంగాణ రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు? తెలుగు మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఎందరో తెలుగువారి త్యాగాలను పురస్కరించుకుని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించిన సందర్భంగా జూన్ 2న తెలంగాణ దినోత్సవాన్ని జరుపుకుంటారు

## సూపర్ స్పెషాలిటి స్థాయిలో జిజిహెచ్

## నిజామాబాదులో న్యూరో సంబందిత శస్త్ర చికిత్సలు

**హైదరాబాద్, వరంగల్ తర్వాత నిజామాబాద్‌లోనే అందుబాటులో ఈ శస్త్రచికిత్స**

**3 నుంచి 7 లక్షల వరకు అయ్యే ఖర్చుతో కూడిన ఈ చికిత్స ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితం**

**జిల్లా వాసులకే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి సైతం ఈ సౌకర్యం**

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇకనుంచి సూపర్ స్పెషాలిటీ స్థాయిలో న్యూరో సంబంధిత శాస్త్ర చికిత్సలు ఉంటాయని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ అన్నారు. జిజిహెచ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడు తూ.. ఈ ఆస్పత్రిలో రెండు నెలల క్రితం న్యూరో సర్జరీ సేవలు ప్రారం భించామని, ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇది వరకు తెలంగాణలో హైదరాబాద్, వరంగల్ లో మాత్రమే న్యూరో శస్త్ర చికిత్సలను నిర్వహించేవారని తెలిపారు. కానీ ఇప్పుడు మన నిజామాబాదులో కూడా ఈ సేవలను అందిస్తున్నామని తెలియజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. గత రెండు నెలల నుంచి దాదాపు 20 మందికి ఈ న్యూరో శస్త్ర చికిత్సలను డాక్టర్ వెంకట రమణారెడ్డి, డాక్టర్ మరియం శస్త్ర చికిత్స నిపుణుల ఆధ్వర్యంలో జరిపించడం జరిగిందన్నారు. ఇందులో ఇద్దరు చిన్నారులకు న్యూరో శస్త్ర చికిత్సను జరిపించామని, మన జిల్లాలో వారికే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి సరియైన ఆధారాలు లేకపోయినా కూడా వారికి శాస్త్ర చికిత్సలను చేయించడం జరిగిందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స చేయించుకున్న కొంతమంది పేషెంట్లు ఆసుపత్రికి వచ్చి ఇక్కడ సేవలు అద్భుతంగా ఉన్నాయని, ఈ శస్త్ర చికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రిలో సుమారు 3 నుంచి 7 లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని మాకు ఇక్కడ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా నిర్వహించిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ కు, ఇతర వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని నర్సీరోడ్ లో గల మారుతి మందిరంలో హనుమాన్ జయంతోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ వేద మంత్రో చ్చారణల నడుమ స్వామి వారికి సుప్రభాత సేవ, సింధూర పూజ, ప్రత్యేక పూజలు చేశారు. శనివారం వేకువ జాము నుండే భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించి కున్నారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఆత్మీయ హిందూ బంధువులందరికీ..

## శ్రీ హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు

**జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్**

**బిజెపి సీనియర్ నాయకుడు శంకర్ గౌడ్**



టైమ్స్ అప్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ఈ రోజు ఉదయం మెదక్ జిల్లా నిజాంపేట్ జడ్పీటీసి, మెదక్ నియోజక వర్గం బీజేపీ ఇన్చార్జి పంజ. విజయ్ కుమార్గారు తోని గండ్ల హనుమాన్ దేవాలయం లో దర్శనం, పూజలు, భక్తులతో భోజనం, తోగుట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధ వానంద సరస్వతీ స్వామీజీ గారి ఆధ్యాత్మిక ప్రవచనాలు మొదలగు వాటిలో పాల్గొన్నారు. మరియు మెదక్ తారకా రామ నగర్ లో హనుమాన్ దేవాలయం ఆలయ కమిటీ పెద్దలతో దర్శనం చేసుకోవటం జరిగింది. మరియు పాపన్నపెట్ మండలం కొత్తపల్లి బీజేపీ నాయకులు ఆహ్వానం మేరకు ఇంట్లో శారీ ఫంక్షన్ కార్య క్రమానికి హాజరు కావటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, సన్నిహితులు ఉన్నారు.

## క్రమం తప్పకుండ విధులకు హాజరుకావాలి

**జిల్లా పశవైద్యాధికారి జగన్నాథ చారి**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రం పశువైద్యకార్యాలయాన్ని, నిజామాబాద్ జిల్లా పశు వైద్య అధికారి జగన్నాథచారి తనిఖీ చేసి, అధికారులు క్రమంతప్పకుండ విధులకు హాజరు కావాలని అన్నారు. పశు వైద్య సిబ్బంది రైతులకు, పశువులకుగ్రాసం కొరతలేకుండా తీసుకోవలసిన జాగ్రతలు తెలియ జేయాలని సూచించారు. రికార్ధులను తనిఖీ చేసి, పశువులకు అందిస్తున్న వైద్య సేవలు ఎప్పడికప్పుడు రిజిస్టర్లో పొందపరచాలని అన్నారు. ఈ కార్యక్రమములో వీరితో పాటు, అసిస్టెంట్ డైరెక్టర్ బస్వరెడ్డి, మండల పశువైద్య డాక్టర్ లు కిరణ్ దేశ్ పాండే, ఉమామ సాహెర్ ఇతర పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని అనిల్ టాకీస్ రోడ్డు దగ్గర గల శర్బతి కెనాల్ లో ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. పురుషుని మృతదేహం నీటిలో పడి ఉందని పట్టణ పోలీస్ స్టేషన్ కు సమాచారం రాగా శర్బతి కెనాల్ దగ్గరకి వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని మగ మనిషి నీటిలో పడి చనిపోయినట్లుగా తేలింది. మృతుని వివరములు, ఆచూకీ గాని తెలియరాలేదు. మృతదేహాన్ని ఆచూకీ కొరకై బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మార్చురి నందు భద్రపరచడం జరిగిందని సీఐ తెలిపారు. వివరాలు తెలిసినచో పట్టణ సీఐ నెం.8712659870 కి సంప్రదించాలని కోరారు.

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఓ వ్యక్తి అదృష్యమైన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి దేవీనగర్ ప్రాంతానికి చెందిన వి. నాగేశ్వర్ రావు (47) అల్విన్ కాలనీ లోని ఒక వాటర్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్నాడు. మెంటల్ గా సరిగా లేకపోవటం తో ఈ నెల 20 నాడు ఇంట్లో నుండి బయటికి వచ్చిన నాగేశ్వర్ రావు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారిని, బంధువులను, విచారించగా ఆచూకీ లభించలేదు. ఈ విషయం పై కూకట్ పల్లి పోలీస్ లను ఆశ్రయించి వివారాలను తెలిపారు అయితే సదరు వ్యక్తి దేవీనగర్ ప్రాంతంలో అదృష్యం ఐనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగేశ్వర్ రావు మానసిక పరిస్థితి బాగోలేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తన కొడుకు సుమంత్ ఇచ్చిన పిర్యాదు మేరకు కూకట్ పల్లి పోలీస్ లు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యం

**టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి**

**సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, ఇంచార్జి బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పార్లమెంటు ఎన్నికల లెక్కింపు ఈనెల 4 వ తేదీన నిర్వహించనున్న దృష్ట్యా ఈరోజు మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలోని మేడ్చల్, మల్కాజ్ గిరి, కూకట్ పల్లి, కంటోన్మెంట్, ఉప్పల్, ఎల్ బి నగర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి కౌంటింగ్ ఏజెంట్లుగా వెళ్తున్న వారికి అవగాహన సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సమావేశంలో పార్లమెంటు ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, కుత్బుల్లాపూర్, ఉప్పల్, కూకట్ పల్లి నియోజకవర్గాల ఇంఛార్జ్ లు, కొలన్ హన్మంత రెడ్డి, మందుమల పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు లక్ష్మికాంత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల పరిశీలన

**అడిషనల్ డిఆర్‌డిఓ**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని విద్యార్థుల దుస్తుల కుట్టు మిషన్లను అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటరీ సందీప్ కుమార్ ఆదేశాల అనుసారం మెదక్ జిల్లాలోని చేగుంట, ఆ వేలి ఘనపూర్, శంకరంపేట, రామయంపేట వెల్దుర్తి మండలాలకు తరలిస్తామని తెలిపారు



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
02-06-2023



# రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం

**రాష్ట్ర అవతరణ వేడుకలకు ముస్తాబైన**

**ఐడిఓసి కార్యాలయంలి**

**అతిథుల కొరకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



పది వసంతాల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా కార్యాలయాలు ముస్తాబయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ఆదివారం (జూన్ 2) ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రసంగించనున్నారని తెలిపారు. జిల్లా లోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు,ఒక్కో ప్రత్యేకాధి కారికి రెండు లేదా మూడు పంచాయతీలు ఉంటే వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని ఆయన పేర్కొన్నారు.అవతరణ వేడుకలను పురస్కరించుకుని ఐడిఓసి కార్యాలయం త్రివర్ణ శోభితంగా కాంతు లీనుతోంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ భవనాలకు విద్యుద్దీప కాంతులతో అమర్చారు.జూన్ 2 వరకు ఈ వెలుగులు కొన సాగనున్నాయి.ఇట్టి వేడుకల్లో అన్ని శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఎలాంటి మినహాయింపు లేదని ఈ విశిష్ట మైనటువంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

**హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జ్ బండి రమేష్ ...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారి ఆలయాలన్నీ శనివారం భక్తులతో కిటకిటలాడాయి ఉదయం నుంచి ఆంజనేయస్వామి దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలి వచ్చారు కుత్బుల్లాపూర్, కూకట్పల్లి బాలాజీ నగర్ లోని హనుమాన్ ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు బాలాజీ నగర్ లో ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని బండి రమేష్ ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామిని కోరుకున్నట్టు ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సేరి సతీష్ రెడ్డి,కృష్ణ రాజ్ పుత్,నాగర్జున,శివ చౌదరి,బండి సుధా, పుష్ప రెడ్డి, రమాదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**అందరికీ పోటీ చేసే అవకాశం కల్పించాలి ..**

**ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావాది**

**లక్ష్మీనారాయణకు జిల్లా నాయకుల వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావాది లక్ష్మీనారాయణను కలిసి నిజామాబాద్ జిల్లా ఎన్నికలు ఆర్యవైశ్య మహాసభ షెడ్యూల్ ప్రకారం 2 సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్స్ నిర్వహించాలని కోరుతూ నిజామాబాద్ జిల్లాకు చెందిన వైశ్య నాయకులు వినతి పత్రం అందజేసారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కలిసిన వారిలో అర్వపల్లి పురుషోత్తం గుప్త, మాజీ జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్, కసుబ సంపత్ కుమార్ గుప్తా నిజామాబాద్ పట్టణ ఆర్య వైశ్య సంఘం ప్రధానకార్యదర్శి, కాలభైరవ శ్రీనివాస్, చిదుర శ్రీనివాస్ ఉన్నారు. జిల్లా ఆర్య వైశ్యా సంఘం ఎన్నికలు రాజకీయ నాయకుల బెదిరింపులు, అధ్యక్ష పదవిని సగం సగం పంచుకోవడం కాకుండా, గ్రూపు రాజకీయాలకు, ముడి పెట్టకుండా అందరికి పోటీ చేసే అవకాశం రాష్ట్ర నాయకత్వం కల్పించే చర్యలు తీసుకోవాలని జిల్లా ఆర్య వైశ్య నాయకులు కోరారు.

## ఉద్యోగులను అభినందించిన ఏరియా వర్క్ షాప్ యాజమాన్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి, పాడైన మిషన్లను బాగు చేసి, తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చిన ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులను వర్క్ షాప్ యాజమాన్యం అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. శనివారం వర్క్ షాప్ లో నిర్వహించిన కార్యక్రమంలో వర్క్ షాప్ పంపు సెక్షన్ మిషన్ షాప్, ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు. విధుల నిర్వహణలో భాగంగా అక్టోబర్ నెలలో మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలకు గోదావరి నీరు అందిస్తున్న 125 హెచ్పి పంపు షాఫ్ట్ విరిగి, పాడైపోగా దానిని మిషన్ షాప్ పంపు సెక్షన్ కార్మికులు ఏ విధమైన ఓటి ఆశించకుండా, స్వచ్ఛందంగా ఉదయం నుండి మరుసటి ఉదయం వరకు కొత్త షాఫ్ట్ తయారు చేసి, పంపులు రిపేర్ చేసి, బెల్లంపల్లి మందమర్రి ఏరియాలకు గోదావరి నీరు అందజేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ సెక్షన్ నందు 150, 125 హెచ్పి మోటర్ లెగ్స్ విరిగి, పాడైపోగా, ఆ మోటార్ లను తిరిగి రిపేర్ చేసి, అందించినందుకు వర్క్ అధికారులు ఎలక్ట్రికల్ సెక్షన్ కార్మికులను సత్కరించారు. సత్కారం పొందిన వారిలో యాక్టింగ్ చార్జర్ వై శ్రీనివాస్, టీ మిషినిస్ట్ జి చక్రపాణి, మిషినిస్ట్ ఎండీ రియాజుద్దీన్, టి మిషినిస్ట్ జహదాలి, యాక్టింగ్ చార్జర్ పి బానయ్య, ఫిట్టర్లు హేమంత్, డి అంజయ్య, జనరల్ మజ్దూర్ పి కృష్ణ లు కలరు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ డిజిఎం నాగరాజు నాయక్, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, వర్క్ షాప్ ఎస్ఈ కృష్ణారెడ్డి, నాగుల శ్రీనివాస్, సత్య గౌడ్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ టి వెంకటస్వామి, ఏఐటీయూసీ నాయకులు పెద్దపల్లి బాణయ్య, టేకుమట్ల తిరుపతి, సిహెచ్పి శర్మ, పారెపల్లి రాజేశం, మస్కా భూమయ్య, కార్యాలయ పిఏ జాడి సంతోష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయంతో మారిన పోలీస్ లోగో...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని అధికారికంగా మార్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయానికి తగ్గట్లుగా పోలీస్ శాఖలోనూ అధికారులు లోగోలను మారుస్తున్నారు. అందులో భాగంగానే ఇప్పటి వరకు టీఎస్ఎస్పీ(తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్)గా ఉన్న లోగోను టీజీఎస్పీ(తెలంగాణ స్పెషల్ పోలీస్)గా మార్చారు. టీజీఎస్పీ లోగో మార్పును ఆ విభాగం అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. బెటాలియన్ల లోగోలు సైతం టీజీఎస్పీ బెటాలియన్లుగా లోగోల్లో మార్పులు చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి తగ్గట్లుగా త్వరలోనే పోలీస్ శాఖలోని మిగతా విభాగాల లోగోల్లోనూ మార్పులు చోటు చేసుకోనున్నాయి.

## కౌంటింగ్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలి



**ఆర్డిఓ ఏ.రాజేశ్వర్..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని బోధన్ ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్ సిబ్బందికి సూచించారు.జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు శనివారం బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలో ఆర్డీఓ రాజేశ్వర్ ఎన్నికల కౌంటింగ్ సూపర్వైజర్లు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మే 13న జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్న సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు డిచ్ పల్లి లోని ఓ కళాశాలలో చేపడుతున్న నేపథ్యంలో సిబ్బందికి కౌంటింగ్ ప్రక్రియపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ పాలనాధికారి, బోధన్ తహసిల్దార్ గంగాధర్, డిప్యూటీ తహసీల్దార్ విష్ణువర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మెహరానంద్, సిబ్బంది ఉన్నారు.

## న్యాయవాదుల వృత్తి పునరుద్ధరణ దరఖాస్తులకు "బార్ కౌన్సిల్" నోటిఫికేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్ లలో న్యాయ వాదులుగా వృత్తిలో కొనసాగుతున్న వారు తమ న్యాయవాద వృత్తిని పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు.గత ఎప్రిల్ నెలలో బార్ కౌన్సిల్ సాదారణ సమావేశంలో తీసు కున్న విధానపరమైన నిర్ణయం మేరకు ప్రతి న్యాయవాది విధిగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టిస్ పామ్ ను 2024 ఆగస్టు 31 వరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో గల తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యాలయంలో దాఖలు చేయాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ అనుసారం దరఖాస్తులు కోరడం జరుగుతున్నదని అన్నారు. దరఖాస్తు పామ్ ఎ. కాలమ్ 1.2.3 పూర్తి చేయాలని పేర్కొన్నారు. పామ్ కు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్రోల్ సర్టిఫికెట్, సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ లేదా బార్ కౌన్సిల్ జారీ చేసిన న్యాయవాది గుర్తింపు కార్డు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, టి.ఎస్ సి.ఒ. పి వేరిఫికేషన్ ఫండ్ పేరున 500 రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ హైదరాబాద్ లో చెల్లుబాటు అయ్యేవిధంగా లేదా హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యాలయంలో దరఖాస్తుతో పాటు నగదు చెల్లిచవచ్చని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా సంబంధిత కోర్టులలో న్యాయవాదిగా వృతిలో కొనసాగుతున్నట్లుగా వకాలత్ నామాలు, మెమో ఆఫ్ అప్పీయరన్స్, కోర్టుల కాజ్ లిస్ట్, జడ్జిమెంట్స్, ఆర్డర్స్ జత చేయాలని పేర్కొన్నారు. ఇవన్ని గత ఐదు ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నట్లు ధృవీకరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కు ఉన్న అధికారిక యంత్రాంగం పరిశీలించి తదుపరి న్యాయవాదుల సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ జారీకి వీలు అవుతుందని తెలియజేశారు. దరఖాస్తులలో సంబంధిత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని బార్ అసోసియేషన్ లతో పాటు రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ లకు వర్తమానం చేరవేసినట్లు రాజేందర్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ఐ.డీ.ఓ.సీలో నిర్వహించనున్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. కలెక్టర్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. కలెక్టరేట్ ను రంగు రంగుల విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

## ఎన్నికల లెక్కింపు సందర్భంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేత



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్లు చేసుకునే రైతులు,ప్రజలు పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ అయిన తర్వాత చేసుకోవాలని బోధన్ తహసిల్దార్ గంగాధర్ కోరారు. శనివారం నుండి జూన్ 4వరకు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పనులు ఉన్నందున రిజిస్ట్రేషన్ పనుల గురించి రైతులు బోధన్ తహసీల్దార్ కార్యాలయానికి రావద్దని సూచించారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుక్ చేయ డానికి మీసేవ కు వచ్చే రైతులకు,ప్రజలకు తమ వ్యవసాయ భూములను జూన్ 4తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా అవగాహన కల్పించాలని మీసేవ నిర్వాహకులను ఆయన కోరారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని శివాని ఉన్నత పాఠశాల నుండి పాత బస్టాండ్ చౌరస్తాలో కొత్తగా ఏర్పరిచిన అమరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించి,అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, బిఆర్ఎస్,టిబిజికెఎస్ నాయకులు ఓ రాజశేఖర్, బడికెల సంపత్ కుమార్,బండారి సూరిబాబు, ఎండి అబ్బాస్,కొంగల తిరుమల్ రెడ్డి,బిఆర్ఎస్,టిబిజికెఎస్ నాయకులు,కార్యకర్తలు, యువజన, విద్యార్థి నాయకులు,సోషల్ మీడియా వారియర్స్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రైతులకు విత్తన కొరత లేకుండా, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి దాసరి రాజేశం, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మల్లేశం, మండల వ్యవసాయ విస్తరణాధికారి ముత్యం తిరుపతి లు సూచించారు. శనివారం వారు మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ వివరాలు, విత్తన నిల్వలను పరీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి డీలర్ రోజువారి విత్తన లభ్యత అందుబాటు, తదితర వివరాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అమ్మే విత్తనాల వివరాలు ప్రతి రైతు వారిగా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని, రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. రోజువారి స్టాక్ వివరాలను వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. లూజ్ విత్తనాలు, కాలపరిమితి చెల్లిన విత్తనాలను అమ్మ రాదని ఆదేశించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 02-06-2023


# దశాబ్ది ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ముగింపు ఉత్సవాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూన్ 1,2,3న మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ దశాబ్ది ముగింపు కార్యక్రమాలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ కోరారు. శనివారం పట్టణంలోని టిబిజికెఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ ఆదేశాల మేరకు దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ లో ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ముగిసిన, గెలిచిన కార్మిక సంఘానికి నేటికీ గుర్తింపు పత్రం ఇవ్వనందున, గతంలో బిఆర్ఎస్ హాయంలో అన్ని సంఘాలకు తమ ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆహ్వానించడం జరిగిందని, అదే విధంగా సింగరేణిలో నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో టిబిజికెఎస్ తో పాటు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు బడికెల సంపత్ కుమార్, ఓ రాజశేఖర్, వీరారెడ్డి, లింగన్న, రాంచందర్, బెల్లం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

## నిరుపేదకు దహన సంస్కారాల నిర్వహణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అనారోగ్యంతో మరణించిన నిరుపేద కు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించి, మరో మారు తన మానత్వాన్ని చాటుకుంది. పట్టణంలోని యాపల్ లో నివసించే నిరుపేద వేముల మల్లయ్య అనారోగ్యంతో మరణించగా, స్థానికులు విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు శుక్రవారం మల్లయ్య కు దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, పేదవారికి ఎలాంటి కష్టం వచ్చినా సొసైటీ వారికి అండగా ఉండి, సహాయపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి స్పందించి, సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ కమిషనర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్, సభ్యులు జావిద్ పాషా, పృథ్వి, షారు, సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎండి బలరాం కు ఐఐఐఈ పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు

## సింగరేణికి సైతం అత్యుత్తమ పనితీరు అవార్డు

## ముస్సోరి జాతీయ స్థాయి సీఈఓ ల సమావేశంలో ప్రదానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం కు జాతీయస్థాయి ఐఐఐఇ (ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్) సంస్థ ప్రతిష్టాత్మక పెర్ఫార్మెన్స్ ఎక్సెన్స్ అవార్డు, 2024 ను ప్రకటించింది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో శుక్రవారం నిర్వహించిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సింగరేణి సిఎండి ఎన్ బలరాం తరపున సింగరేణి ఆపరేషన్స్, పర్సనల్ డైరెక్టర్ ఎన్వికె శ్రీనివాస్ అవార్డును స్వీకరించారు. కాగా ఎన్ బలరాం సింగరేణి సిఎండి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపునకు నిత్యం సమీక్షలు నిర్వహించి, గనుల వారీగా లక్ష్యాల సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఆయన చూపిన చొరవతో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి తన చరిత్రలోనే అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిని, బొగ్గు రవాణాను సాధించి ,సరికొత్త రికార్డు నెలకొల్పింది. అదేవిధంగా 35,700 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి కన్నా అధికంగా సాధిస్తూ, సరికొత్త రికార్డులు సృష్టించడంతో జాతీయ స్థాయిలో సింగరేణికి మంచి పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ బలరాం కు వ్యక్తిగతంగా పెర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు - 2024ను బహుకరించారు. అదేవిధంగా కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనపరిచిన కంపెనీగా సింగరేణికి పెర్ఫార్మెన్స్ ఎక్సలెంట్ అవార్డును సైతం నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంస్ జనరల్ మేనేజర్ టి సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్ భాస్కర్, ఈ డిజిఎం సిహెచ్ సీతారాంబాబు, ఐఐఐఈ గౌరవ కార్యదర్శి ఏవివి ప్రసాద్ రాజు లు పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎండి బలరాం మాట్లాడుతూ, సింగరేణి లోని ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి వల్లనే లక్ష్యాలు సాధించగలిగామని, సింగరేణికి లభించిన అవార్డులు సింగరేణి ఉద్యోగులకు చెందుతాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరింతగా పనిచేస్తూ, ఉన్నత లక్ష్యాలు సాధించాలని సింగరేణి ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# సోనియాగాంధీ లేకుంటే ఈ జన్మలో తెలంగాణ వచ్చేది కాదు

ఎంతోమంది ఆత్మబలిదానాలు గ్రహించిన సోనియా ఒక తల్లిగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు

10 సంవత్సరాలుగా అన్ని స్కీములలో స్కాములే

2016లో ఎంపీగా కవితకు ఓటమి ఖాయం అని దూరదృష్టితో చెప్పాను.. అదే జరిగింది

పార్లమెంట్ ఎన్నికల్లో 9 నుంచి 13 సీట్లు కాంగ్రెస్ పార్టీకి ఖాయం

10 సంవత్సరాలు పాటు కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలో ఉంటుంది

ఓల్డ్ సిటీలో సీట్లు రాకున్నా అక్కడి నుంచి ఎయిర్పోర్ట్ కు మెట్రో వేయించాం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఎన్నో దశాబ్దాల కోరిక, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు, ఎందరో అమాయక యువత ఆత్మ బలిదానాలను గ్రహించి ఒక తల్లిలాగా ఆలోచించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, సోనియాగాంధీ లేని పక్షంలో ఈ జన్మలో తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుని 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసి ఓ ఇంటర్నేషనల్ హోటల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఎన్నో పోరాటాల మలుపు తిరిగి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని, దీంతో పది సంవత్సరాలు మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం పట్ల అందరికీ ఆయన ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం 700 కోట్ల అప్పుల్లో ముంచేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో అవినీతికి పాల్పడి రాష్ట్రాన్ని నిండా ముంచిందన్నారు. అన్ని స్కీములలో స్కాములు చేస్తూ ఆ కుటుంబం మాత్రమే ఎదిగింది తప్ప బంగారు తెలంగాణ నినాదం కేవలం నోటి మాటకే సరిపెట్టారని ఆరోపించారు. ఇకపోతే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జీవన్ రెడ్డికి నిజామాబాద్ నియోజకవర్గ ప్రజలంతా ఓటు వేశారని నమ్మకం ఉందన్నారు. జీవన్ రెడ్డి 40 సంవత్సరాలుగా మచ్చలేని రాజకీయ నాయకునిగా గుర్తింపు ఆయనకు ఉందన్నారు. డబ్బు విషయంలో ఆయన ఖర్చు పెట్టడంలో గాని డబ్బులు పంచడంలో గాని డబ్బును దోచుకోవటం గాని ఆయన రాజకీయ చరిత్రలో ఎన్నడు చూడలేదన్నారు. దీంతో ఈనెల 4న జరిగే ఎంపీ ఫలితాలలో 9 నుంచి 13 సీట్లు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. దీనికోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ ఏకకాలంలో చేయబోతున్నామని మరోసారి గుర్తు చేశారు. అంతేగాని కెసిఆర్ మాదిరిగా దొంగ మాటలు కాంగ్రెస్ పాలనలో ఉండమన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని లేనిపక్షంలో మెడ నరుక్కుంటానని కేసీఆర్ ఇచ్చిన దొంగ మాట నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకంతో దొంగ మాటలు చెప్పదని, రైతుల మీద ప్రేమతో చెప్పే మాటలు మాత్రమేనని చెప్పారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ అన్నారు. కానీ అదంతా తూచ్ అయిందన్నారు. అందుకే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకునే ప్రజా తెలంగాణ వచ్చిందని తెలిపారు. ఈ గేయం పై ప్రజాభిప్రాయంతోపాటు అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయ సేకరణ కోసం చేసిన ఆలోచన మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. కానీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం పోయిందని మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏది చేసిన ప్రజల ఆమోదం మేరకే చేస్తాం తప్ప నిరంకుశంగా కాంగ్రెస్ పార్టీ ఏ పని చేయదని గుర్తు చేశారు. ఇదిలా ఉండగా.. ఆవిర్భావ వేడుకలకు హాజరుకావాలని కెసిఆర్ ను ఆహ్వానించగా తగిన విధంగా స్పందనలేదని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కేసీఆర్ హాజరు కావడం, కాకపోవడంలో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడున్నర నెలలు అవుతుందని అందులో రెండు నెలలు ఎలక్షన్ కోడ్ లోనే ఉందన్నారు. అయినప్పటికీ సాధించిన ప్రగతి ఎంత ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు మాత్రమే కాకుండా అంతకు మించిన సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ఈనెల 4న జరిగే ఫలితాల అనంతరం ఐదు నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తోపాటు ప్రతిపక్షాలు ఎంత ఒర్రినా మాట్లాడే ప్రసక్తే లేదన్నారు. ఎందుకంటే ఒక్క సీటు గెలవని నాయకులతో ఎందుకు మాట్లాడాలని స్పష్టం చేశారు. దేశాన్ని కుల మతాల పేరుతో విడదీయొద్దని భారతీయ జనతా పార్టీ నాయకులకు హితోపలికారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అలాంటి పనిచేయలేదని, భారతీయ జూటా పార్టీ అదే చేస్తుందన్నారు. రెండుసార్లు నమ్మిన ప్రజలు మూడవసారి ఎట్టి పరిస్థితుల్లో నమ్మరని స్పష్టం చేశారు. సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, జనరల్ సెక్రెటరీ గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయిరెడ్డి, శేఖర్ గౌడ్, విద్యాసాగర్, విపుల్ గౌడ్, వేణు రాజ్, గోరకంటి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో,మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు కృష్ణాచైతన్య ఆచార్యుల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జయంతి సందర్భంగా పట్టణం,మండలంలోని హనుమాన్ దేవాలయాలలో ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని హనుమాన్ దీక్ష చేస్తున్న భక్తులు మాల వీరమునకు కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు సందర్భంగా ఆలయ పూజారి కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ, మాల ధారణ అనంతరం కఠోర నియమ నిష్ఠలను పాటిస్తూ, స్వామి ని పూజిస్తూ, దీక్షా కాలాన్ని పూర్తిచేసి మాల విరమణ కై కొండగట్టుకు తరలి వెళ్తున్నారని తెలిపారు.వీరికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు.

# ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణిలో పనిచేసే ప్రతి ఉద్యోగి అతను చేయు పనుల వలన అతనితోపాటు అతని పని చేసే తోటి ఉద్యోగులకు సైతం ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వహించాలని సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 గని రక్షణ అధికారి సునీల్ సూచించారు. శనివారం గని పై ఫ్యాటల్ ఫ్రీ జూన్ 2024 ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ, కార్మికులు తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులు నిర్వహించాలని, కార్మికులకు రక్షణ సూత్రాల పై మరోసారి అవగాహన కల్పించారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ, రక్షణ లేని బొగ్గు ఉత్పత్తి వాంఛనీయం కాదని, కార్మికుల రక్షణ, శ్రేయస్సే ధ్యేయమని తెలిపారు. ఉత్పత్తి పేరిట అధికారులు ఎవరైనా కార్మికులు వేధిస్తే ఊరుకునేది లేదని, కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గని డివై మేనేజర్లు నిఖిల్, వెంకటేశ్వర్లు, గని ఇంజనీర్ మధుకర్, అండర్ మేనేజర్ సుమన్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రంజిత్, మురళి, హెడ్ ఓవర్ మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో సైతం రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి సైతం తోడ్పడుతాయని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏరియాలో నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియా వర్క్స్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని మందమర్రి, బెల్లంపల్లి, సోమగూడెం, రామకృష్ణాపూర్ స్టేడియాలలో నిర్వహించుకోవడం జరిగిందని, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్ వంటి క్రీడలలో నిష్ణాతులైన కోచులను నియమించి, శిక్షణను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్ అండ్ పి సి ఎస్ఎస్ఓ రవి, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ చిన్నయ్య, సింగరేణి మైదానం ఇంచార్జ్ నస్పూరి తిరుపతి, కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
02-06-2023


## భార్యను హతమార్చిన నేరస్తుని అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-






క్షణికావేశంలో భార్యను గొడ్డలితో కొట్టి, హత్య చేసిన నేరస్తుని అదుపులోకి తీసుకోవడం జరిగిందని మందమరి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాసీపేట మండలం, మామిడిగూడెం గ్రామానికి చెందిన నగవత్ దేలు అతని నగవత్ మరో ని శుక్రవారం రాత్రి గొడ్డలితో తలపై విచక్షణ రహితంగా కొట్టి, హతమార్చి, పరారీలో ఉండగా, కాసీపేట పోలీసులు కేసు నమోదు చేసి, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, ఐపీఎస్ సూచనలతో, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆధ్వర్యంలో పనిచేసే, నేరస్తుని తాను, కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో కలిసి పట్టుకుని, రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# ముగిసిన వేసవి కబడ్డీ రెజ్లింగ్ క్రీడా శిక్షణ శిబిరాలు



టైమ్స్ఆఫ్ వార్త-నర్సంపేట:



జిల్లా కలెక్టర్, చైర్ పర్సన్ వరంగల్ జిల్లా, జిల్లా యువజన, క్రీడల అధికారిని టీవీఎల్ సత్యవాణి ఆదేశాల మేరకు మే 1వ తేదీ నుండి గత నెల రోజులుగా నర్సంపేట మిని స్టేడియంలో కొనసాగిన వేసవి కబడ్డీ, రెజ్లింగ్ శిక్షణ శిబిరం ముగింపు కార్య క్రమంను శనివారం నర్సంపేట స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టీవీఎస్ సత్యవాణి పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రూల్స్ రెగ్యులేషన్స్ కమిటీ కన్వీనర్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ వరంగల్, వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉ పాధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవాణి మాట్లాడుతూ.స్టేడియంలో త్వరలోనే రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, నీటి సదుపాయం, టాయిలెట్స్, లైటింగ్ సదుపాయం కల్పిస్తామని, క్రీడాకారులకు, వాకర్స్ కు కావలసిన సౌకర్యాలు, సదుపాయాలను క్రీడాశాఖ తరపున కల్పిస్తామని తెలిపారు. నర్సంపేట ప్రాంతంలోని స్టేడియం అభివృద్ధికి, క్రీడాకారుల అభివృద్ధికి, క్రీడల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. నెలరోజులుగా శిక్షణలో పాల్గొన్న కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రమశిక్షణతో భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని వారి ఎదుగుదలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. శిక్షణలో పాల్గొన్న కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులకు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ తరపున క్రీడా సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.నర్సంపేట ప్రాంతంలోని క్రీడాకారులను, స్టేడియంను అభివృద్ధి చేయడం కొరకు కృషి చేస్తూ వేసవి శిక్షణ శిబిరాలను నర్సంపేట ప్రాంతంలో నిర్వహించడానికి అనుమతి ఇచ్చి,శిక్షణ శిబిరాలు విజయవంతంలో తోడ్పాటు అందించిన జిల్లా యువజన క్రీడల అధికారిని వరంగల్ జిల్లా సత్యవాణికి కృతజ్ఞతలు తెలిపారు. మినీ స్టేడియం అభివృద్ధికి, నర్సంపేట ప్రాంతంలోని క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి, నర్సంపేట డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం తరపున వివిధ క్రీడాసంఘాల తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అలాగే ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని గత నెల రోజులుగా కోచ్ ల పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులకు శ్రీనివాస్ గౌడ్ స్వతహాగా కబడ్డీ క్రీడాకారులకు 30 కబడ్డి దుస్తులను వారి చేతుల మీదుగా అందించారు.వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు,వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసి యేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,నర్సంపేట డివిజన్ వ్యాయామ ఉ పాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్ గౌడ్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కబడ్డీ క్రీడా శిక్షణ తీసుకున్న క్రీడాకారులకు మెడల్స్,షీల్డ్‌లను అందించారు. ఈ కార్య క్రమంలో వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం మాజీ కార్యదర్శి, నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉ పాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు గూడపు బిక్షపతి, నర్సంపేట డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సోనబోయిన సారంగపాణి,వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బానోతు దేవిలాల్,వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వరంగల్ స్టేడియం నర్సంపేట కబడ్డీ కోచ్ యాట రవికుమార్,రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి దొడ్డ కిరణ్, వాలీబాల్ ఇంచార్జ్ వజ్జ రాజేష్, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, కబడ్డీ, రెజ్లింగ్ క్రీడలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:





వరంగల్ మహానగరం 42వ డివిజన్ రంగసాయిపేటలోని శ్రీ కాశీవిశ్వేశ్వర సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,స్వామివారిని దర్శించుకు న్నారు. దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా రామనామ జపంతో శ్రీరామ జయరామ జయజయరామ అంటూ భక్తులు పరవశి తులయ్యారు. మాలధారణ పూర్తి చేసుకున్న స్వాములు అధిక సంఖ్యలో ఇరుముడులు కట్టుకొని వివిధ పుణ్యక్షేత్రాలకు విరమణ నిమిత్తమై బయలుదేరారు. ఈ దేవాలయం మాలా ధారణకు, విరమణకు ఎంతో శ్రేష్టమని దీక్ష స్వీకరించిన స్వాముల ప్రగాఢ నమ్మకం. కోరుకున్న కోరికలన్నీ నెరవేరతాయని నమ్ముతారు. పలువురు స్వాములు, ప్రజలు స్వామివారిని వారి ఇలవేల్పుగా భావించి, పుట్టువెంట్రుకలు సైతం ఇక్కడ సమర్పి ంచడం ఎంతో విశేషం.కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఈ దేవస్థానం ఎంతో మహిమ గలిగి నదని భక్తులు ప్రగాఢ విశ్వాసం. వేడుకల అనంతరం ఆలయ చైర్మన్ బోలుగొడ్డు సారయ్య ,ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, ప్రవీణ్‌లను ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించినందుకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.మండలం(41) రోజులపాటు మండల దీక్ష,అర్ధ మండల దీక్ష,ఉప మండల దీక్ష స్వీకరించిన స్వాములకు దాతల సహకారంతో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వర్తించి నందుకుగాను లక్కాకుల రాహుల్ శాలువా తో సత్కరించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో గరిగే నవీన్, దారబోయిన అనిల్, మధు సూదన్, బొలిగొడ్డు బుచ్చిబాబు, అంజి, మనోహర్, విక్రమ్, గంగాధర్, విలాసాగరం విశ్వనాథ్, విలాసాగరం శ్రీనివాస్ చిన్న వినాయక పరపతి సంఘం అధ్యక్షులు బత్తిని వీరభద్రయ్య గౌడ్, కార్యదర్శి కేడల మల్లేశం, మంతిని సునీత, మండల రవి, శ్రీకాంత్, ప్రశాంత్, మధు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరులకు ఘనగా నివాళులర్పించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పల్లె శేఖర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సంధర్భంగా.. అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్ఛలు సమర్పించి అమరులకు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ చరిత్ర చిహ్నాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసివేసి హైదరాబాద్ ఘన చరిత్రను తుడిచివేయాలని చూస్తుందని మాజీ ఎమ్మెల్యే పల్లె శేఖర్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచలేక ఏదో ఒక అంశాన్ని ప్రజలు తీసుకెళ్లి కేసీఆర్ ను అప్రతిష్ట పాలు చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయినా ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భువనగిరి పట్టణ అధ్యక్షులు కిరణ్, భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్ గౌడ్, ర్యాకెల శ్రీనివాస్, అబ్బగాని వెంకట్ గౌడ్, ఇత్తబోయిన గోపాల్, ఖాజ ఉద్దీన్, అతికం లక్ష్మీనారాయణ, ఇక్బాల్ చౌదరి, కుశంగల రాజు, పాండు, సుధగాని రాజు, తాడెం రాజశేఖర్, కాజాం, ముజీబ్, నాగు, బబ్లూ, సురేష్, సుభాష్, యువ నయకులు నాగారం సూరజ్, అజయ్, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం పై సమీక్ష సమావేశం

ఎంపీడీవో రామారావు



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

బడిబాట కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో రామారావు అధికారులకు సూచించారు. శనివారం చిన్నగూడూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఆయన బడి బాట కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడ ఓ మాట్లాడుతూ చిన్నగూడూరు మండలము లోని పది గ్రామాలలో బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు చొరవ తీసుకుని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాల గురించి తెలిపి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు కృషి చెయ్యాలని ఆదేశించారు. ఈ నెల మూడవ తారీఖు నుండి పందొమ్మిదవ తారీఖు వరకు ప్రతి గ్రామములో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గా అవగాన కల్పించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విధంగా మీ వంతు బాధ్యత నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉగ్గంపల్లి ప్రాథమిక వైద్యాధికారి ప్రవీణ్, మండల నోడల్ అధికారి రవికుమార్, ఎంపిఓ కిన్నెర యాకయ్య, ఏపీఎం పాపయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత, ఏపిఓ మాధవి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వడపట్టిగా గ్రామంలో మంచినీటికి కటకట..

వాటర్ ఫిల్టర్ చెడిపోయి నాలుగు నెలలు..

పట్టించుకోని మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



మండుటెండల్లో భువనగిరి మండలం వనపర్తి గ్రామ ప్రజలు గత నాలుగు నెలలుగా మంచినీటి కోసం అన్నమో రామచంద్ర అంటూ కష్టాలు గురవుతుంటే ప్రజాప్రతినిధులు చెడిపోయిన మంచినీటి వాటర్ ఫిల్టర్‌ను రిపేర్ చేసేందుకు ముందుకు రాకపోవడం చర్యాన్ని కలుపుతుందని గ్రామ ప్రజలు ఆ విధంగా వ్యక్తపరిచారు.ఎన్నికలు వచ్చినప్పుడు పెద్ద పెద్ద మనుషులు గ్రామంలో అది చేస్తాను ఇది చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల అయిన తర్వాత మొహం చాటేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. వడపర్తి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 4000 జనాభా కలిగి ఉంటుంది. వారికి గతంలో మంచినీటి సౌలభ్యం కోసం మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి సొంత నిధులతో గ్రామంలోని పాత గ్రామపంచాయతీ లో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశారు. అప్పటినుండి ప్రతి ఒక్కరు వాటర్ ఫిల్టర్ మెయింటెన్సెన్ కోసం కొన్ని రూపాయలు చెల్లించుకుంటూ మంచినీటిని తీసుకు వెళ్లేవారు. గ్రామ ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే ఏకైక వాటర్ ఫిల్టర్ మంచిగా చేయించేందుకు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి కూడా ముందుకు రాపోవడం సోచినీయమని ప్రజలు వాపోతున్నారు.ఈ విషయంపై ప్రజా ప్రతినిధులకు విన్నవించిన వారు కూడా ముందుకు రావడం లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధి గాని ముందుకు వచ్చి వాటర్ ఫిల్టర్ బాగు చేసి మంచినీటి సరఫరా కోసం కృషి చేయాలని వడపర్తి గ్రామ ప్రజలు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ శనూర్ బాబా కోరుతున్నారు.

# జిల్లా కేంద్రంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆస్పత్రి వద్ద రోగులకు పేద ప్రజలకు పండ్లు బ్రేడ్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు,మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత మునుగోడు శాసనసభ్యు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పి ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్. చైర్మన్ బర్రె జాంగిర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలోని రోగులకు మరియు వృద్ధులకు, మహిళలకు పండ్లు బ్రెడ్ లను పంపిణీ చెసారు. కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు మాట్లాడుతూ పెద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేసే నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. తమ ఆస్తులను సైతం అమ్మి ఆపదలో ఉన్న వారికి సహాయం చేసే ఆపద్బాంధవుడు, నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాటం చేసే నాయకుడు బీబీనగర్ మండలంలో రైతుల కోసం తన సొంత డబ్బుతో బునాది గాని కాలువను పూర్తిచేయడం తో ఈ ప్రాంత రైతాంగం పెద్ద ఎత్తున పంటను పండిస్తున్నారని అన్నారు. పార్లమెంటు సభ్యుడుగా ఉన్న సమయంలో భువనగిరి రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు.రానున్న రోజులలో ఆయన ఉన్నతమైన పదులు పొందాలని లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పడగల రేణుకా ప్రదీప్ యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి మధు కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముల్తానిషా మచ్చ నరసింహ, హిరేకర్ శ్రీనివాస్ , సిరికొండ శివకుమార్ , గుమ్మడిల్లి రమేష్, జలీల్ గణేష్ కౌసర్ గుత్తి శివుడు , పాషా షానూర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీకి టిడిపి సిద్ధం

టిడిపి నేత సంజయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్లు టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బి సంజయ్ కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం హైదరాబాద్ చంద్రబాబు నాయుడు నివాసంలో తెలంగాణ టిడిపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్ర మానికి హాజరై, మరోసారి ఏపీకి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు స్వీకరించడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో టిడిపి బలోపేతం చేయడానికి పార్టీ కార్యకర్తల కు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని చంద్రబాబు నాయుడు నాయకులకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో టిడిపి రానున్న రోజుల్లో బలమైన పాత్ర పోషిస్తుందని, ఏపీలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార అనంతరం మరోమారు ముఖ్య నాయకులు సమావేశం ఉంటుందని చంద్రబాబు నాయుడు తెలిపారన్నారు





## రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం

### రాష్ట్ర అవతరణ వేడుకలకు ముస్తాబైన ఐడిఓసి కార్యాలయం

### అతిథుల కొరకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





పది వసంతాల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా కార్యాలయాలు ముస్తాబయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అను గుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ఆదివారం (జూన్ 2) ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రసంగించనున్నారని తెలిపారు.జిల్లా లోని గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు,ఒక్కో ప్రత్యేకాధికారికి రెండు లేదా మూడు పంచాయతీలు ఉంటే వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని ఐడిఓసి కార్యాలయం త్రివర్ణ శోభితంగా కాంతులీనుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ భవనాలకు విద్యుద్దీప కాంతులతో అమర్చారు. జూన్ 2 వరకు ఈ వెలుగులు కొనసాగనున్నాయి. ఇట్టి వేడుకల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఎలాంటి మినహాయింపు లేదని ఈ విశిష్టమైనటువంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

## సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణిలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని ఏరియా యాజమాన్యం శనివారం ప్రకటనలో తెలిపింది. ఏరియాలోని ఆర్కెపి ఓసిపి లో సీనియర్ సర్వే అధికారి గా విధులు నిర్వహిస్తున్న మన్నేపల్లి శేఖర్, కాసీపేట గనిలో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే సంతోష్ లను ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక చేయడం జరిగిందన్నారు. మన్నపల్లి శేఖర్ కు కొత్తగూడెం ప్రకాష్ స్టేడియంలో నిర్వహించే సెంట్రల్ ఫంక్షన్ లో సంస్థ సిఎండి ఎన్ బలరాం చేతుల మీదుగా సన్మానం, ప్రశంస పత్రం అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా కే సంతోష్ కు ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే కార్యక్రమంలో ఏరియా జిఎం ఏ మనోహర్ చేతులు మీదుగా సన్మానంతో పాటు ప్రశంస పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## భారీస్థాయిలో పోలీసులకు పట్టుబడిన నకిలీ పత్తి విత్తనాలు

### ఇద్దరు నిందితుల అరెస్టు మరో ఇద్దరు పరారీ

### పోలీసులను అభినందించిన సిపి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడితో కలిపి టాస్క్‌ఫోర్స్, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా కలిసి ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు. ఈ రెండు సంఘటనల్లో పోలీసులు సుమారు పది లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, లక్ష పది వేల రూపాయల విలువగల 122 లీటర్ల నిషేధిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



### వివరాల్లోకెళ్తే...

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ... గాంధీనగర్, సంగెం మండలం, వరంగల్ జిల్లాకు చెందిన నిందితుడు కోడూరి శ్రీనివాస్‌రావు తనకు వరసకు మామా అయిన సూర్యపేట జిల్లా, తిరుమలగిరి ప్రాంతానికి చెందిన నగా మల్లేశ్వర్ రావుతో (పస్తుతం పరారీలో వున్నాడు) మహరాష్ట్ర అంధ్రప్రదేశ్, కర్నాటక, రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వీరు ప్రస్తుతం పరారీలో ఉన్న గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బరావు వద్ద ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన కోడూరి శ్రీనివాస్ రావు తమ మామతో కలిసి పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కోనుగోలు చేసారు. నిందితులు కోనుగోలు చేసిన విత్తనాలు గ్లయ్ఫొసెట్ గడ్డి మందుకు తట్టుకోనే శక్తి కలిగి వుండటంతో పాటు, పత్తి దిగుబడి అధికమని, ఎక్కువ సార్లు కలుపు తీయాల్సిన అవసరం లేదని, స్థానిక అధీకృత డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభ్యం కావని తప్పుడు ప్రచారం చేసి, రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విర్రయించేందుకు నిందితుడు శ్రీనివాస్‌రావు తన ఇంటి వద్ద భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయానికి సిద్ధం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు అందిన పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, సంగెం పోలీసులు సంయుక్తంగా కలిసి దాడి నిర్వహించగా, విక్రయాలకు సిద్దంగా వున్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 50 లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకోని నిందితుడు శ్రీనివాస్‌రావు అదుపులోకి తీసుకున్నారు. మరో సంఘటనలో సంగెం మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్ ప్రభుత్వం పూర్తిగా నిషేధించిన గడ్డి మందుకు ఇంటి వద్ద అక్రమంగా విక్రయిస్తున్నట్లుగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు నిందితుడి ఇంటిలో తనీఖీ చేయగా 72లీటర్ల గడ్డిమందును పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

### నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్

అన్నదాతను నమ్మించి మోసంచేసి, నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందిస్తే, తక్షణమే 8712685070 వాట్సప్ నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ రెండు సంఘటనల్లో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ట్రైనీ ఐ.పి.ఎస్. శుభం నాగ్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్‌స్పెక్టర్లు సార్లరాజు, ఎస్.రవికుమార్, ఎస్.ఐలు నిస్సార్‌పాషా, శరత్‌కుమార్, సంగెం ఎస్.ఐ నరేష్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా, మండల వ్యవసాయ అధికారి యాకయ్య, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఏ.ఎస్.ఐ ఉప్పలయ్య, హెడ్‌కానిస్టేబుళ్ళు అశోక్, శ్రీనాథ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్ళు రాజేష్, భిక్షపతి, సురేష్, సాంబరాజు, నరేష్, కిరణ్, శ్రావణ్, సతీష్, శ్రీనివాస్, నాగరాజు ఇతర వ్యవసాయధికారులను ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

### పది సంవత్సరాల కాల పరిధి ముగియడంతో

### నేటి నుండి హైదరాబాద్ రాష్ట్ర రాజధాని

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పిలుపు

టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రతి తెలంగాణ వాది ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది అవతరణ దినోత్సవం కావడంతో ఈ వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జరపాలని నిర్ణయించుకోవడం అభినందనీయమని వారన్నారు. పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న అప్పటి కేంద్రంలోని యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వంలో యూపీఏ చైర్మన్ గా ఉన్న



సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తూ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని 10 సంవత్సరాలు కొనసాగుతుందని అప్పట్లో ప్రకటించిన విషయం పాఠకులకు అందరికీ తెలిసిందే కాగా ఈరోజే చివరి రోజు అని తంగళ్ళపల్లి రవికుమార్ తెలిపారు. ఇకనుండి హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధాని గానే ఉంటుందని తంగళ్ళపల్లి రవి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించబోతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ఉదయం నుంచి జిల్లా కేంద్రంలో అలాగే మండల కేంద్రాలలో నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయులు జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులర్పించి అధికారికంగా ప్రభుత్వం కలెక్టరేట్లో నిర్వహించే ఉత్సవాలను హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## గ్రామాల్లో బెల్ట్ జోరు...!

- పెల్లెల్లో బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు..!
- ఏరులై పారుతున్న మద్యం..!
- రాత్రిబవళ్ళు మత్తులో జోగుతున్న గ్రామాలు..!
- నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు..!
- నిద్రమత్తులో సంబంధిత అధికారులు..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి


వైన్స్ షాపులు సిండికేట్ గా ఏర్పాటయ్యి బెల్టు షాపుల దందా విచ్చల విడిగా కొనసాగిస్తున్న పరిస్థితి మరిపెడ మండల కేంద్రంలో నెలకొంది. గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు సంఖ్యలో బెల్టుషాపుల ఏర్పాటుతో వైన్స్ షాపుల యజమానులు జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. కొన్ని వైన్ షాపులకు సిండికేట్ గా ఏర్పాటయ్యి బెల్టుషాపుల దందాను కొనసాగిస్తూ మద్యం ప్రియుల జేబులను గుళ్ళ చేస్తున్నారని, వైన్ షాపులు మండల కేంద్రంలో అయిదు వైన్సు లు ఏర్పాటు చేయడం వలన మండలానికి దూరంగా ఉండే గ్రామాల్లోని మద్యం ప్రియులకు బెల్టుషాపులే గతవుతున్నాయి. దీనితో వారు బెల్టుషాపులను ఆశ్రయించడం వలన బ్రాండ్ ను బట్టి రూ.20 నుండి రూ.30, ఫుల్ బాటిల్ కు రూ. 50 నుండి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అధిక రేటుపై ప్రశ్నిస్తే వైన్ షాప్ యాజమానులు మావద్ద క్వార్టర్ కు రూ.10, ఫుల్ బాటిల్ కు రూ.40 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని, కావున ధరలు అదేవిధంగా అమ్ముతామని అంటున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.

### పెరుకే కిరాణం..అమ్మేది మద్యం...!

మండలంలోని పలు గ్రామాలలో ఎక్కువ మంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లల్లో పెద్ద ఫ్రిజ్జులు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. వైన్ షాప్ లో యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల పంపించి అమ్ముతున్నారు. మద్యం మత్తులో ఇండ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు...!

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది.బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీదిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నడంతో యువత పెడదారి పడుతుంది. ఎక్సైజ్ అధికారులు



ఎక్సైజ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుపోవడం వలన వైన్స్ షాపు యజమానులు ఇష్టారీతిన బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారని, స్వయంగా ఎక్సైజ్ అధికారులే ఈ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

### బెల్టు షాపులతో గ్రామాల్లో నేరాలు..!

గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణతో 18 సంవత్సరాలు నిండని యువకులు మద్యానికి బానిసై వారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. కూలి పనులు చేసుకునే వారు వారికి పనిచేస్తే వచ్చే డబ్బులను బెల్టు షాపుల్లో మద్యానికే వెచ్చించడంతో వారి కుటుంబంలో గొడవలు వస్తున్నాయి. బెల్టుషాపులతో దొంగతనాలు, నేరాలు పెరుగిపోతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు ఈ సిండికేట్ దందాకు చెక్ పెట్టి వైన్స్ షాపుల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులు...!

ఎక్సైజ్ అధికారులు వైన్స్ షాపుల వైపు అసలు కన్నెత్తి చూడడం లేదు. నెల నెల వారికి మామూళ్లు వైన్స్ షాపుల నుండి అందుతున్నాయని, దీనితో వారు ఇటువైపే రావడం లేదని మండల ప్రజలు అంటున్నారు.



PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066